క్లుప్తంగా

నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో గురువారం భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, రైతు సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో గురువారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నటట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు హాజరవుతున్నారని తెలిపా రు.

చెక్కుల పంపిణీ

మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు పాక మల్లేశ్, భారత లవకుమార్ తెలిపారు.

బీఆర్‌ఎస్ సభకు తరలిరావాలి

మోత్కూర్ : మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బుజిలాపురంలో బుధవారం బీఆర్‌ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జంగ శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ పద్మారెడ్డి, 10వ వార్డు అధ్యక్షుడు చేతరాశి వెంకన్న, జిట్ట సాయికుమార్, చెడిపెల్లి రఘుపతి, కొక భిక్షం, పంజాల మహేందర్, చుక్క వెంకన్న, నిమ్మల శోభ, చెడిపెల్లి మల్లేష్, చిర్రగూడూర్ గణేష్, చేతరాశి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేయాలి

భువనగిరిటౌన్ : ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు కాశపాక మహేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను ఇబ్బందులకు గురిచేస స్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భద్రతా బలగాలను వెనక్కి పంపి ఏజెన్సీ ప్రాంతంలో మామూలు పరిస్థితులకు కల్పించాలని కోరారు. అదే విధంగా మావోయిస్టు పార్టీ ప్రకటించిన శాంతి చర్చల ప్రతిపాదన విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి చర్చలు జరపాలని కోరారు.

శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ధర్నా

మోత్కూర్: మున్సిపల్ కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఆ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఉప్పుల శాంతి కుమార్, బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలకు కనీసం ప్రభుత్వ గుర్తింపు లేకుండా అకాడమిక్ ఇయర్ పూర్తి చేసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చిప్పలపల్లి చరణ్ జిల్లా రాకేష్ చందు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆదర్శ నంది అవార్డు గ్రహీత గడ్డం దశరథ గౌడ్ బుధవారం రూ. 20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిద శేఖర్, చెరుకు శ్రీను, చెరుకు విష్ణు, యాసీన్, సుధాకర్ పాల్గొన్నారు.

లెనిన్‌కు నివాళి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) ఎన్‌డీఆర్ ఆధ్వర్యంలో బుధవారం లెనిన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా లేనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, పీఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, జన్నె మల్లేష్, బాల మల్లేష్, చంద్రయ్య, మహేందర్, సునీ త, అంజయ్య పాల్గొన్నారు.

భవనాల అద్దె బిల్లులు చెల్లించాలని వినతి

మోత్కూర్ : పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ గురుకులాల ప్రైవేటు భవనాల అద్దె బిల్లులను చెల్లించాలని కోరుతూ గురుకుల భవన్ యాజమాన్య రాష్ట్ర అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా గురుకుల భవనం యాజమాన్యం సంఘం అధ్యక్షులు సత్యం గౌడ్, ఆదిత్య సామ్రాట్, లాలయ్య గౌడ్, అబిలాష్ పాల్గొన్నారు.

ఫైర్ మాక్‌డ్రిల్

యాదగిరిగుట్ట : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ కొండపై బుధవారం జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఓ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హార్వెస్టర్ల కొరత.. రైతుల వెత

- ముమ్మరంగా వరి కోతలు
- సాగుకు అనుగుణంగా లేని యంత్రాలు
- ప్రస్తుతం 150 వరకే అందుబాటులో
- అకాల వర్షాలతో రైతుల్లో ఆందోళన



కోతకు సిద్ధంగా ఉన్న వరి చేను

భువనగిరి : జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులంతా యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. అయితే సాగుకు అనుగుణంగా హార్వెస్టర్లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ముందుగానే బుక్ చేసుకున్నప్పటికి ఏదో కారణం చెబుతూ ఎక్కువ డబ్బులు చెల్లించిన వారికి వద్దకు వెళ్తున్నారు. మరోవైపు అకాల వర్షాలు కురుస్తుండడంతో దినదిన గండంగా గడుపుతున్నారు.

పెరిగిన డిమాండ్

యాసంగిలో 2.90 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఇందులో కొంత వరకు సాగునీరు అందక ఎండిపోయింది. ఉన్న పంటను తీసుకుందామనుకుంటే వరికోత మిషన్లు దొరకడం లేదు. సాగుకు అనుగుణంగా సుమారు 600 హార్వెస్టర్లు కావాలి. కానీ, ప్రస్తుతం 100 నుంచి 150 వరకు మాత్రమే ఉన్నాయి. ఇందులో ఎక్కువగా తమిళనాడు నుంచి వచ్చిన హార్వెస్టర్లే ఉన్నాయి. ఒకేసారి రైతులు వరి కోతలు ప్రారంభించడంతో హార్వెస్టర్ల కొరత ఏర్పడింది. దీంతో వాటికి డిమాండ్ పెరిగిపోయింది.

వరికోత మిషన్ దొరకడం లేదు



ఐదు ఎకరాల్లో వరి సాగు చేశాను. మూడు ఎకరాల్లో నూర్పిడి పూర్తయ్యింది. ఇంకా రెండు ఎకరాల్లో కోతలు కాలేదు. కోతలు ముమ్మరంగా సాగుతుండడంతో వరి కోత యంత్రాలు దొరకడం లేదు. వర్షాలు కురుస్తుండడంతో ఆందోళనగా ఉంది.

–లక్ష్మారెడ్డి, నాగిరెడ్డిపల్లి, భువనగిరి మండలం

హార్వెస్టర్లు తక్కువ ఉన్నాయి



ఒకప్పుడు జిల్లాలో సుమారు 400 వరకు హార్వెస్టర్లు ఉండేవి. ప్రస్తుతం చాలా తగ్గాయి. డ్రైవర్లకు జీతాలు, డీజిల్ రేట్లు పెరగడం, గంటకు రైతులు చెల్లించే ధర తక్కువగా ఉంది. ఫైనాన్స్ కిస్తులు కూడా వెల్లడం లేదు. దీంతో చాలామంది హార్వెస్టర్లను అమ్ముకున్నారు.

–ఎలిమినేటి మల్లారెడ్డి, హార్వెస్టర్ యజమాని

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దంతూర్, కనుముకుల, రేగులకుంట, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, పడమటి భూపాల్ రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేశ్, మర్రి రాజిరెడ్డి, రేనిగుంట్ల లాలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు కూనుకుంట్ల కొండల్‌రెడ్డి, మద్ది చంద్రారెడ్డి పాల్గొన్నారు. జూలూరులో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు రేనిగుంట్ల లాలయ్య, మద్ది అంజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు దుర్గం శ్రీశైలం, పాంకుంట్ల కిషన్, పెంటయ్య, పాంకుంట్ల దయాకర్, సీఈఓ రెబ్బాస్ నర్సింహ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి



రామన్నపేట: కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏఓ సుధారాణి పరిశీలించారు. ఆమె వెంట ఏఈవో ప్రణయ్, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న ఏఓ సుధారాణి

తుర్కపల్లి : మండల కేంద్రంతో పాటు వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి, నాగయిపల్లి, చిన్నలక్ష్మాపూర్, మలకలపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో చాడ భాస్కర్ రెడ్డి, దుర్వాసులు, ముత్యాలు, వెంకటేష్, భిక్షపతి, శ్రీనువాస్, పవన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు, లక్ష్మిదేవికాల్వ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంవతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేకల పవన్, బొమ్మగాని సైదులు, సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నిరసనలు

భువనగిరి : జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్,సుర్వి శ్రీనివాస్, మాజీమున్సిపల్ వైస్ మాయ దశరథ, కోళ్ల బిక్షపతి, నీలం రమేష్,రామకృష్ణ, పట్నం కపిల్, నల్లమాస వెంకటేష్, శ్రీశైలం, కృష్ణచారి,సంతోష్, నర్సింహ్మారావు, సతీష్, బట్టు క్రాంతి పాల్గొన్నారు.



భువనగిరి : ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట: ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో..



భువనగిరి : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



బొమ్మలరామారం : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

కొవ్వొత్తుల ర్యాలీ

జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా నుంచి రైతు బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశంభాస్కర్, చందా మహేందర్ గుప్తా, రత్నపురం బలరాం, మల్లీకార్జున్, మణికంఠగౌడ్, నర్సింహ రావు, బట్టు క్రాంతి, శివప్రసాద్, సాయికుమార్, స్వామి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో..

కశ్మీర్‌లో మృతి చెందిన వారికి నివాళు ల ర్పిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల బాలరాజ్, సామల రవీందర్, శిరీష, తాడూరి నర్సింహ, గుర్రాల శ్రీనివాస్, మహేష్, అబేద్ అలీ పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

భువనగిరిటౌన్ : కశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

భూదాన్‌పోచంపల్లి : జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ, పాకిస్తాన్ జెండాను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, జిల్లా నాయకులు మేకల చొక్కారెడ్డి, రచ్చ సత్యనారాయణ, తండ రమేష్, వంగూరి రాజు, బైరు వెంకటేష్, గొలనుకొండ ప్రభాకర్, బడుగు శ్రీకాంత్, రవి, అంబదాస్, కొండ నరేందర్, చెరుకు రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

టూరిస్టులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

యాదగిరిగుట్ట : టూరిస్టులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షుడు బందారపు మల్లేష్, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, బోడ బుచ్చిబాబు, మందోజి నరేష్, సుడుగు రాజిరెడ్డి, అశోక్, చిత్తర్ల కృష్ణ, ఎరుకల చైతన్య, వలుగుల సురేష్, శివరాత్రి శ్రీశైలం, ఆకుల దేవేందర్, సూదగాని శివ, బొమ్మ నరేష్, చిట్యాల ప్రవీణ్, భాను, కర్రె శ్యామ్ పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

రాజాపేట : కశ్మీర్‌లో పర్యాటకులపై దాడిచేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాధనబోయిన శంకర్, బూర్గు శేఖర్‌రెడ్డి, మార్క శివ, మెండు భగవాన్‌రెడ్డి, కోయ ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, సాయికృష్ణ, మధు, వేణు, శ్రీధర్, శివ, పాండు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

ఆత్మకూరు(ఎం) : కశ్మీర్‌లో పర్యాటకులపై జరిపిన ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బండారు సత్యనారాయణ, నాయకులు మజ్జిగ నరేష్, ఎలిమినేటి రమేష్, బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బోళ్ల సుదర్శన్, లింగస్వామి, దంతూరి సత్తయ్య,కొప్పుల యాదిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన వారికి బుధవారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం దుర్మార్గమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి అన్నారు. పహల్గామ్‌లో పర్యాటకుల మృతికి సంతాపంగా బుధవారం రాత్రి బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కదారి కల్పన, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, తడక సురేఖ, ఊడుగు వెంకటేశం, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఉబ్బు భిక్షపతి, బాతరాజు సత్యం, ఉష్కాగుల నాగరాజు, దిండు భాస్కర్, కదారి అయిలయ్య, బాతరాజు లింగస్వామి, పర్నె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల అధ్యక్షులు దూపటి వెంకటేష్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యరాజయ్య, జూకంటి పౌల్, తులసయ్య, రాజు, శంకరయ్య, యాదగిరి, సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వంటిపెంటి గోపాల్‌రెడ్డి, రచ్చ గోవర్ధన్, నాయకులు గుండెబోయిన స్వామి, రాంరెడ్డి, మల్లెల శ్రీశైలం, నాయిని కృష్ణారెడ్డి, లోడి చంద్రయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూర్ : జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన పాదయాత్ర, మ హాధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం మండలంలోని రాగిబావిలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, గానగాని అండాలు, పసునూరి రాములమ్మ, ఎన్నం కలమ్మ, మెండు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

రాజాపేట : విద్యార్థులు ఏకాగ్రతతో చదవి ఉన్నత సస్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి చందా రమేష్, ఎస్ఐ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రైటైర్డ్ ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు బల్ల దామోదర్, బూర్గు మహేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత, ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు, దుడుకు జానయ్య, ప్రభాకర్, లినిన్, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, శ్రీదేవి, అనిత, అరుణ, రాజేశ్వరి, మాధవి, పెట్రీషియ, సౌజన్య, సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

బొమ్మలరామారం : ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని హైదరాబాద్ కు చెందిన హార్ట్‌ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ ప్రోగ్రామ్ కోఆర్డీనేటర్ ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవనానికి ధాన్యం దివ్యమైన సాధనమన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్‌లు గూదే బాల్ నర్సింహ, పోలగాని వెంకటేష్ గౌడ్, బోనంకూర మల్లేష్, ప్రిన్సిపాల్ ముమ్మడి శ్రీశైలం, జమున, కృష్ణవేణి, హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ వాలంటీర్‌లు ధనంజయ, దుర్గా కుమార్, కామేశ్వరరావు, శ్రీహరి, సౌజన్యలత, అనురాధ, స్వరూప, విజిత్, కోటేశ్వర రావు పాల్గొన్నారు.



ధ్యాన శిబిరంలో మాట్లాడుతున్న ప్రభాకర్

కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు కరువు

- ధాన్యం ఆరబోసేందుకు రైతులకు తప్పని తిప్పలు
- అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం
- పట్టాలు కిరాయికి తెచ్చుకుంటున్న అన్నదాతలు




ఎస్.లింగోటం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలపై కప్పిన కిరాయి పట్టాలు

చౌటుప్పల్ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అకాల వర్షాల నుంచి కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడాల్సి వస్తోంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది. అయితే ఒక్కో కొనుగోలు కేంద్రానికి 10 టార్పాలిన్లు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులకు టార్పాలిన్లు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం కుప్పలపై కప్పేందుకు ప్రైవేటు వ్యాపారుల వద్ద కిరాయికి తెచ్చుకుంటున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. కేంద్రానికిధాన్యం తీసుకొచ్చి నప్పటి నుంచి కాంటా పెట్టి లోడింగ్ అయ్యే వర కు కిరాయి పట్టాలకు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు వాపోతున్నా రు.

ప్రారంభం కాని కాంటాలు

మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను అధికారులు ఏర్పాటు చేశారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 4 కేంద్రాలను, నాబార్డు ఎఫ్‌పీఐ ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు 8 కేంద్రాల్లోనే కాంటాలు జరుగుతున్నాయి. ఇంకా 9 కేంద్రాల్లో కాంటాలు వేయడం లేదు. దీంతో రైతులు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం నీళ్లపాలు కావొద్దని, అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా అవసరమైన సౌ కర్యాలు కల్పించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.


ఇబ్బందులు పడుతున్నాం



కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు ఇవ్వడం లేదు. దీంతో ధాన్యం ఆరబోసేందుకు నానా ఇబ్బందులు పడుతున్నాం. అద్దెకు పట్టాలు తీసుకొచ్చి ధాన్యం ఆరబోస్తున్నాం. టార్పిలిన్లు ఇస్తే వర్షానికి ధాన్యం తడవకుండా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి టార్పిలిన్లు ఇవ్వాలని కోరుతున్నాం.

– చీమకంద్ల లావణ్య, మహిళా రైతు, మందోళ్లగూడెం

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ, ధాన్యం తూకం వేయడం పూర్తి స్థాయిలో మొదలు పెట్టలేదు.అకాల వర్షాలు కురుస్తున్నాయి. ధాన్యం తడిసిపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి చాలా ఇబ్బంది అవుతుంది. తేమతో సంబంధం లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.

–ఉప్పు కృష్ణ, రైతు, ఎస్.లింగోటం

పాఠశాలలకు వేసవి సెలవులొచ్చాయ్..

భువనగిరిటౌన్ : ప్రభుత్వం విద్యా సంస్థలకు గురువారం నుంచి వేసవి సెలవులు ప్రకటించింది. దీంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలలు, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులను కుటుంబ సభ్యులు సొంత గ్రామాలకు తీసుకెళ్లారు. దీంతో భువనగిరి బస్టాండ్ విద్యార్థులతో కిక్కిరిసిపోయింది. వసతి గృహాల నుంచి సొంత గ్రామాలకు, ఇళ్లకు వెళ్తుండడంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కనిపించారు.



బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న విద్యార్థులు



టాటా చెబుతున్న విద్యార్థులు



విద్యార్థులతో కిక్కిరిసిన బస్టాండ్

నల్లా ఇలా.. నీరు తాగేదెలా

బీబీనగర్: బీబీనగర్ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన నల్లాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. నల్లాలకు సరైన మూతలు లేకపోవడం, సింకులు చెత్తాచెదారంతో నిండిపోవడంతో నల్లాల వద్ద నీళ్లు తాగే పరిస్థితి లేకుండా పోయింది. సింకుల నుంచి నీరు బయటకు వెళ్లకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి. అసలే వేసవికాలం కావడంతో రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగు నీటి కుళాయిల వద్ద శుభ్రం చేయించడంతో పాటు నల్లాలకు ట్యాప్‌లు ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



రైల్వే స్టేషన్‌లో అపరిశుభ్రంగా ఉన్న మంచినీటి కుళాయి